31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
గురువారం, నవంబర్ 12 , 2026
పేజీలు : 8

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

- జగిత్యాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 : భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ బారీ అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు 2లో

తొలి విడత రీసర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- రీసర్వేలో నాణ్యతకు ప్రాధాన్యత.. తొందర పాటుతో తప్పులకు తావివ్వకూడదు
- మండలాల వారీగా ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు
- లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలి
- రీసర్వేలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11: రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, సానుకూల వాతావరణంలో పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీసర్వేలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తొందరపాటుతో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధ వారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూముల రీసర్వే ప్రక్రియపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని, ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు రెవెన్యూ అంశాలపై సమీక్షలు నిర్వహించామని తెలిపారు. రీసర్వే ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టులను సేకరిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, లోపాలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు. రీసర్వే ఎస్ఓపీని పకడ్బందీగా అమలు చేయాలి

భూముల రీసర్వేకు సంబంధించి రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను అధికారులు పక్కాగా అమలు చేయాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని తెలిపారు. కేవలం ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రీసర్వే పనుల్లో అధికారులు పూర్తి బాధ్యతతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

మండలాల వారీగా సర్వే బృందాల ఏర్పాటు...

ప్రతి మండలంలో రీసర్వే కోసం అవసరమైన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు సర్వే బృందాల సంఖ్యను పెంచాలని తెలిపారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు.

రీసర్వేలో పారదర్శకత, నాణ్యత తప్పనిసరి...

రీసర్వే జరిగే సమయంలో సంబంధిత గ్రామాల రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. సర్వే నివేదికల పై అభ్యంతరాలు ఎలా సమర్పించాలి, ఎక్కడ సమర్పించాలి, ఏ విధంగా పరిష్కరించబడతాయి అనే అంశాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని ఆదేశించారు.రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే వివరాలను ప్రజలకు తెలియజేస్తూ దండోరా వేయించాలని, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రజలకు రీసర్వే వివరాలు పూర్తిస్థాయిలో -మిగతా 2లో

బియ్యం బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

- ధరల కృత్రిమ పెంపుపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది
- రైతులకు కరెంట్, సాగునీరు అందించాం
- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 : రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని జగి త్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సూచించారు. జగిత్యాల ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చల్ గల్ వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పా టు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని బుధవారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించా లని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. బియ్యం బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, బియ్యం ధరలను కృత్రిమంగా పెంచే వారిపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను అమలు చేయాలని సూచించారు.కరువు పరిస్థితుల్లోనూ ఒక్క గుంట భూమి ఎండిపోకుండా రైతులకు విద్యుత్, సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలి పారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఆరుతడి పంటల సాగు వైపు -మిగతా 2లో

విద్యారంగంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్

సేవలు చిరస్మరణీయం

కలెక్టర్ చిత్రా మిశ్రా



చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 11: భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయ మని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొ న్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని పాత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి పురస్కరించుకొని జాతీయ విద్యా దినో త్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ , అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, డీఆర్ఓ స్వామి, మైనారిటీ సంక్షేమ అధికారి జలా లుద్దీన్ అక్బర్, డీఈఓ తిరుపతిరావు, వివిధ శాఖల అధికారులు, మైనారిటీ నా యకులు, వివిధ పార్టీల నాయకులు అబుల్ కలాం చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. విద్యతో ప్రజలు చైతన్యవంతం కావడంతో పాటు సమాజ ప్రగతి, దేశ అభివృద్ధి , సమానత్వం సాధ్యమని నమ్మి.. దేశంలో విద్యావ్యాప్తికి బలమైన పునాదులు వేసిన మహనీయుడు -మిగతా 2లో

ఉత్తమ ఎంఈఓగా అవార్డు



చురకలు పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 11 : పెద్దపల్లి జిల్లాలో ఉత్తమ ఎంఈఓగా విజయకుమార్ కు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డిఎస్ఇ డైరెక్టర్ డాక్టర్ ఈ నవీన్ నికోలస్ అవార్డు అందజేశారు. ఖాన్ అకాడమీ ఆన్లైన్ ప్లాట్ ఫామ్ లో విద్యార్థుల 100% రిజిస్ట్రేషన్లు విజయవంతం గా పూర్తి చేయడమే కాకుండా డిజిటల్ ప్లాట్ఫారం ద్వారా విద్యార్థులు సరికొత్త అంశాలను నేర్చుకునేలా నిరంతరం ప్రోత్సహిస్తున్నందుకు గాను పెద్దపెల్లి జిల్లాలోనే కమాన్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలను ప్రథమ స్థానంలో నిలిపినందుకు విద్యాశాఖ డైరెక్టర్ ఈ నవీన్ నికోలస్ అభినందిస్తూ అవార్డును అందజేశారు. విద్యారంగానికి విజయకుమార్ చేస్తున్న విశిష్ట సేవలకు అద్భుతమైన నాయకత్వ పటిమారకు ఈ పురస్కారం దక్కింది.రాష్ట్ర వార్డు అందుకున్న విజయ్ కుమార్ ను ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 11 : జగిత్యాల పట్టణంలోని టౌన్-3 సెక్షన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజనల్ ఇంజనీర్ కె. గంగారం తెలిపారు. 11 కేవీ గాంధీనగర్ ఫీడర్ పై చెట్ల కొమ్మలు తొలగించడం, మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. తీన్ ఖని చౌరస్తా, పెద్ద మసీదు, కటికేవాడ, మంచినీళ్ల బావి, ఇస్లాంపురా, గాంధీనగర్, తెనుగువాడ, దగ్గులమ్మ గుడి, ఉస్మాన్ పురా, మహబూబ్ పురా, రహ్మత్ పురా, జెండా మహేళ, ప్యారెభాయి స్ట్రీట్, గోరేమియా, ఖిలాగడ్డ, తులసినగర్, ఉప్పరిపేట, రాజేశునిగుట్ట ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

మొదటి పేజీ తరువాయి... లర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విశేష సేవలందించి, దేశంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు చేపట్టారన్నారు. దేశ మహనీయుల జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు నిర్వహించక పోవడం సరికాదని,రానున్న భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని, జగిత్యాల పట్టణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ ఇమ్రాన్, ఆదిల్ పటేల్, ముకస్సర్ అలీ నేహాల్,షకీల్,షజ్జి ఫెరోజ్,ఫర్హాన్,రియాజ్, రెహన్, యువకులు పాల్గొన్నారు.

చింతకుంట చెరువు అభివృద్ధికి రూ.3 కోట్లు

-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 : జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. బుధవారం పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు అఫ్రోజ్, స్వప్న గిరిధర్, సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి మున్సిపల్ అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమృత్ 2.0 పథకంలో భాగంగా చింతకుంట చెరువు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 67 శాతం, కేంద్ర ప్రభుత్వం 33 శాతం నిధులు సమకూరుస్తుందని తెలిపారు. ఎల్ ఎల్ గార్డెన్, ఇస్లాంపురా, తులసి నగర్ ప్రాంతాల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు చెరువులో కలవకుండా నూతన డ్రైనేజీల నిర్మాణం చేపట్టి మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. జగిత్యాల పట్టణంలోని చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రాయికల్ చెరువు, మోతే చెరువులకు నిధులు మంజూరై పనులు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. చింతకుంట చెరువు పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

తొలి విడత రీసర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి.... తెలియజేయాలని, వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే వివరాలు, రికార్డులు కచ్చితత్వంతో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

అసైన్డ్ భూముల పట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి..

అసైన్డ్ భూములకు సంబంధించి పట్టాలు అసలైనవా, నకిలీవా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం ఆ భూములపై ఆధీనంలో ఉన్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని తెలిపారు. గతంలో ఒకరికి పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం మరొకరు భూమిని అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదారుడు అర్హుడా కాదా అనే అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆదేశించారు. పట్టాలో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని తెలిపారు. సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా, రీసర్వే ప్రక్రియను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లాలో చేపట్టిన భూ సమగ్ర రీ సర్వే కార్యక్రమంలో ఇప్పటివరకు 18 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు. మిగిలిన గ్రామాల్లో కూడా రీ సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లకు తావులేకుండా భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, నిర్మాణాల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడంతో పాటు, నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డిఓలు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

మొదటి పేజీ తరువాయి.... మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. విద్యాభివృద్ధికి, లౌకిక వాదానికి, జాతీయ సమైక్యతకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అబుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందేలా అందరం కృషి చేద్దామన్నారు.మహనీయుల గొప్పతనం తెలిసేలా వారి జయంతి సందర్భంగా పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని మైనారిటీ నాయకులకు సూచించారు.అనంతరం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల పాఠశాలల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించగా.. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందించారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాష్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు కాళీ చరణ్, మాధవి, యమున, తాజుద్దీన్, కార్పొరేటర్లు మహ్మద్ యూసుఫ్, హుంస, మైనార్టీ నాయకులు ఎంఏ సిరాజ్, సిరాజ్ హుస్సేన్, ఎస్ఏ మొహసేన్, అబ్బాస్ సమీ, మహమ్మద్ జమీల్, ముఖద్ రియాజ్ అలీ, రజబ్ఖి, షోబు, రహమాన్, నవాజ్, బర్కత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

మొదటి పేజీ తరువాయి... దృష్టి సారించాలని సూచించారు. చల్లగ్ వ్యవసాయ మార్కెట్‌లో రూ.8 కోట్లతో లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో షెడ్ల నిర్మాణం చేపట్టామని, రూ.1.80 కోట్లతో సీసీ రోడ్డు పనులు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రసూనాంబ, పీఏసీఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్‌రావు, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, డీసీఓ మనోజ్, డీసీఎస్ఓ జితేందర్‌రెడ్డి, ఎమ్మార్వో హకీం, ఏఎంసీ వైస్‌చైర్మన్ అబ్బూరి మల్లేశంగౌడ్, మాజీ జెడ్పీటీసీ పెండెం రాములు, బాలముకుందం, సమిండ్ల శ్రీనివాస్, జిల్లా, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొలిశెట్టి గంగారెడ్డి, కట్ట రాజేందర్, సర్పంచులు జున్ను రాజేందర్, రాజేందర్, మల్లారెడ్డి, మల్లేశ్, ఏఓ తిరుపతి నాయక్, సీఈఓ వేణు, పీఏసీఎస్ డైరెక్టర్లు పురుషోత్తంరావు, గంగారం, నీరటి గంగారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గడ్డం గంగారెడ్డి, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు భూమారెడ్డి, నాయకులు రమణరావు, పులిశెట్టి శ్రీనివాస్, అంకం సతీశ్, నలువాల సురేశ్, దాసరి సతీశ్, నరేశ్, పూర్ణచందర్, పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లు సమాజానికి దిక్సూచి

చురకలు ప్రతినిధి హుజూరాబాద్, నవంబర్ 11: సీనియర్ సిటిజన్లు తమ అనుభవం, జ్ఞానంతో సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని బ్రహ్మకుమారి కల్పన పిలుపునిచ్చారు. వృద్ధాప్యం జీవితానికి ముగింపు కాదని, రెండో ఇన్నింగ్స్‌ను ఆనందంగా, ఆత్మవిశ్వాసంతో గడపాలని సూచించారు. వయోవృద్ధుల్లో ఆత్మగౌరవం, నూతనోత్సాహం పెంపొందించే లక్ష్యంతో బ్రహ్మకుమారీస్ సామాజిక సేవా విభాగం, కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సంగం' కార్యక్రమంలో భాగంగా బుధవారం హుజూరాబాద్ బ్రహ్మకుమారీస్ కేంద్రంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయోగ ధ్యానం, సాత్విక ఆహారం, వ్యాయామం, సానుకూల ఆలోచనలతో మానసిక ప్రశాంతత పొందవచ్చని కల్పన వివరించారు. అనంతరం సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించారు.

గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత



చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, నవంబర్ 11 : గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. ఈ మేరకు మెట్‌పల్లి మండలంలోని సత్తక్కపల్లి గ్రామంలో రూ.12 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి, చెర్లకొండాపూర్ గ్రామంలోని పాఠశాలలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న కిచెన్ షెడ్‌కు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం, ప్రాథమిక విద్య అందించేందుకు సౌకర్యవంతమైన భవనాలు అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందించేందుకు కిచెన్ షెడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, మంజూరైన పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యమని అన్నారు.

దేశ విద్యాభివృద్ధికి పునాదులు వేసిన మహనీయుడు ఆజాద్

-జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనాంబ



చురకలు ప్రతినిధి,జగిత్యాల,నవంబర్ 11 : స్వతంత్ర భారతదేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసి, గుణాత్మక విద్యకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ప్రసూనాంబ అన్నారు.బుధవారం ఆయన జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ మాట్లాడుతూ ఆజాద్ జన్మదినమైన నవంబర్ 11ను దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తారన్నారు.తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా 11ఏళ్ల పాటు దేశ విద్యారంగ అభివృద్ధికి కృషి చేశారని,యూజీసీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పాటుకు కృషి చేశారని గుర్తు చేశారు.విద్య ద్వారానే వ్యక్తి, సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని చాటిచెప్పిన ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో కె.వై. ప్రసాద్, కలెక్టరేట్ ఏవో కిషన్,జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ రూఫ్ రిప్లేస్ మెంట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 11 : జగిత్యాల జిల్లాలో ఇందిరమ్మ రూఫ్ రిప్లేస్ మెంట్ పథకం కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం గానీ,సొంతంగా గోడల నిర్మాణం చేసి గోడలపై ఏసీ షీట్, టార్పాలిన్ కవర్లతో ఉన్నవారు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు.600 చదరపు అడుగుల లోపు మిగిలిపోయిన నిర్మాణాన్ని పూర్తి చేసుకునేందుకు రూ.2లక్షల ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు.ఆసక్తి గల లబ్ధిదారులు తమ మండల కార్యాలయంలో, గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద, కలెక్టరేట్ లోని రూం నెం.124 లోని గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న దరఖాస్తు ఫారాలను పొంది,పూరించి ఈ నెల 20వ తేదీలోగా తమ మండల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.దరఖాస్తుకు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, ప్రభుత్వం మంజూరు చేసిన ప్లాట్ ధ్రువపత్రం జిరాక్స్, నిర్మించిన గృహానికి సంబంధించిన ఫోటో జత చేయాలన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ



చురకలు విలేఖరి,ధర్మపురి, నవంబర్, 11 : విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చెకుముకి సైన్స్ సంబరాలు - 2026' పోస్టర్‌ను ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా ఆవిష్కరించారు.మండల కో ఆర్డినేటర్స్ మ్యాన పవన్ కుమార్,వంశీ మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, శాంతి కోసం సైన్స్' అనే నినాదంతో సమాజంలో మూఢనమ్మకాలు, అక్రమాలు, దురాచారాలను రూపుమాపి, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేలా ఈ సంబరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ నెల 12వ తేదీన పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మండల స్థాయి పరీక్షలు నవంబర్ 21న, జిల్లా స్థాయి పరీక్షలు నవంబర్ 28న నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతి జిల్లా నుంచి నాలుగు టీముల చొప్పున 132 టీములు (396 మంది విద్యార్థులు, గైడ్ టీచర్లు) డిసెంబర్ 11, 12, 13 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి సంబరాలలో పాల్గొంటారని రాష్ట్ర స్థాయిలో రాత పరీక్ష, క్విజ్, యాక్టివిటీ రౌండ్, సైన్స్ ప్రయోగాలు, సైన్స్ సెమినార్లు మరియు శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదుల మహేష్ ఉపాధ్యాయులు గజ్జెల్లి సునీత, బొమ్మెల ప్రీతి, నూనావత్ రాజేష్, సంద వెంకటేష్,మాదాసు సూర్య తేజ,సతీష్ సంజన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖాదీ కాంప్లెక్స్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరపాలి

-నిర్మాణ అనుమతులేవీ..? మున్సిపల్ ఆదాయానికి గండి
-లక్షల్లో డిపాజిట్లు.. సబ్‌లీజుల పేరుతో అడ్డగోలు వసూళ్లు
-రాష్ట్ర ప్రభుత్వానికి బీజేపీ కౌన్సిలర్ బొడ్ల రమేష్ డిమాండ్



చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 11 : మెట్ పల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడ్డులో ఉన్న ఖాదీ కాంప్లెక్స్ వ్యవహారం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది.కాంప్లెక్స్‌లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలంటూ భారతీయ జనతా పార్టీ రంగంలోకి దిగింది. కేవలం షాపుల అద్దెలు, సబ్‌లీజుల వ్యవహారమే కాకుండా అసలు కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా.? మున్సిపల్ నిబంధనలు పాటించారా.? ప్రభుత్వ ఆదాయానికి ఎంతమేర నష్టం వాటిల్లింది? అనే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. మెట్‌పల్లి పట్టణంలోని 16వ వార్డులో గల బీజేపీ కార్యాలయంలో కౌన్సిలర్ బొడ్ల రమేష్ మాట్లాడుతూ...ఖాదీ కాంప్లెక్స్‌లో అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.వెల్లుల్ల రోడ్డులోని ఖాదీ షాపుల నిర్మాణానికి మున్సిపల్ అనుమతులు తీసుకున్నారా.? లేదా.? అనేది అధికారులు తేల్చాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టినట్లయితే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ నిర్మాణాల కారణంగా ప్రతి సంవత్సరం మున్సిపాలిటీకి లక్షల రూపాయల ఆదాయం నష్టపోతున్నట్లు పేర్కొన్నారు.

డిపాజిట్లు ఎవరి జేబుల్లోకి..?

కాంప్లెక్స్ నిర్మాణం అనంతరం ఒక్కో షాపుకు లక్షల రూపాయల చొప్పున డిపాజిట్లు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని రమేష్ పేర్కొన్నారు. సబ్‌లీజుల పేరుతో కొందరు భారీ మొత్తాల్లో డిపాజిట్లు తీసుకోవడంతో పాటు అద్దెలు కూడా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ఖాదీ యాజమాన్యం పాత్ర ఏమిటి?సబ్‌లీజులకు అనుమతులు ఉన్నాయా? వసూలు చేసిన డిపాజిట్లకు అధికారిక రికార్డులు ఉన్నాయా? అనే అంశాలపై విచారణ జరగాలని కోరారు.

బాధ్యులెవరో తేల్చాల్సిందే....

ఖాదీ కాంప్లెక్స్‌లో జరుగుతున్న వ్యవహారాలపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. నిర్మాణ అనుమతులు, షాపుల కేటాయింపులు, డిపాజిట్ల వసూళ్లు, అద్దెలు, సబ్‌లీజుల ఒప్పందాలు అన్నింటినీ పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ విచారణకు ఆదేశించి, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ బొడ్ల రమేష్‌తో పాటు నాయకులు అరిసె మురళి,అరిగెల రాకేష్, సుంకేటి విజయ్ పాల్గొన్నారు.

సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

-కోరుట్ల మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు
-ప్లాస్టిక్ స్వాధీనం రూ, 9500/- జరిమానా
-ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చర్యలు



చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్ 11 : పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వి.రాఘవేంద్ర హెచ్చరించారు.ఆయన ఆదేశాల మేరకు బుధవారం కోరుట్ల పట్టణంలోని పలు కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లలో మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు,బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడేసిన ఇంటి యజమానికి రూ.9,500 జరిమానా విధించారు. వ్యాపారులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు.అలాగే ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోని దుకాణదారులు వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ రాఘవేంద్ర మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపారులు వెంటనే లైసెన్స్ పొందాలని సూచించారు. వ్యాపార కార్యకలాపాల ద్వారా వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేర్వేరుగా విభజించి, దుకాణాల వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. నిబంధనలు పాటించకపోతే (ఎస్ డబ్ల్యూ ఎం) - 2026 చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, జవాన్లు నవీన్, చంద్రప్రకాష్, జగ్గల్ల రమేష్, రాజుతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్-మీసా కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం

చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్, 11 : భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ (టీఎస్-మీసా) కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డి, మండల విద్యాధికారి గంగుల నరేష్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నటరాజ్, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ బారి, టీఎస్-మీసా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.డి. ఫసీఉద్దీన్ షకీల్, టీఎస్-మీసా కోరుట్ల అధ్యక్షులు హమీదుల్లా ఖాన్, కార్యదర్శి ఆమీర్ సోహెల్, టీఎస్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ మహమూద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బాలుడు విద్యను అభ్యసించేలా చూడాలని విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) చెబుతోందని, అయితే ప్రతి ఒక్కరికీ విద్య అందాలనే గొప్ప ఆశయాన్ని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆనాడే చాటిచెప్పారని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఇతర వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి



ఉన్నత విద్యను అభ్యసించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకొని సమాజానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.అనంతరం చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బహుమతులతో సత్కరించి అభినందించారు.

అంగన్వాడి కేంద్రంలో యూనిఫామ్‌ల పంపిణీ



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (11) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని ఫకీర్ కోండపూర్ గ్రామం లో అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ తోట రమేష్ పాఠశాల యూనిఫామ్‌లను బుధవారం పంపిణీ చేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రోదసి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు ప్రసాద్, నవీన్,రశ్మిత, సైనిక,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ సింగని మారుతి,గంగారం తదితరులు పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన జగిత్యాల డిపో బస్సు

-సుమారు 20 కిలోమీటర్లు

బస్సును వెంబడించిన కారు.. ఏడుగురికి గాయాలు



చురకలు విలేకరి షామీర్‌పేట, నవంబర్ (11) : ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం కారణంగా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కారు హైదరాబాద్ నుంచి తిరిగి వస్తుండగా షామీర్‌పేట రౌండ్‌అబౌట్ సమీపంలో జగిత్యాల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు కారును బలంగా ఢీకొట్టినట్లు సమాచారం.బస్సు సుమారు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోందని, డ్రైవర్ మద్యం సేవించి ఉన్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు గాయాలపాలయ్యారు. అదే సమయంలో బస్సులో సుమారు 40 నుంచి 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.కారును ఢీకొట్టిన అనంతరం కూడా బస్సును ఆపకుండా డ్రైవర్ ముందుకు వెళ్లినట్లు బాధితులు చెబుతున్నారు. షామీర్‌పేట నుంచి అక్కపల్లి, తుర్కపల్లి పరిసర ప్రాంతాల వరకు సుమారు 20 కిలోమీటర్ల దూరం బస్సును కారు వెంబడించినట్లు వివరించారు.ఈ ఘటనపై సంబంధిత ఆర్టీసీ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని బాధితులు కోరుతున్నారు. డ్రైవర్ మద్యం సేవించాడా లేదా అన్నది వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.బస్సు ఫోటో, కారు ఫోటో, వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లు, ప్రయాణికుల వివరాలు అందిన తర్వాత పూర్తి వివరాలతో వార్త ప్రచురణకు సిద్ధం చేయబడుతుంది.

కిసాన్ సభ జాతీయ మహాసభలకు తరలిరావాలి



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 11 : నల్గొండలో ఈ నెల 15 నుండి 18 వరకు జరిగే అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి తీరని అన్యాయం చేస్తున్నాయని, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు. నల్గొండలో 15న జరిగే బహిరంగ సభలో జాతీయ నాయకులు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.రైతులు,రైతు కూలీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు భూతం సారంగపాణి, న్యాయవాది ఉమామహేష్, సుజాత, వినోద్, అమితేష్, అక్షయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజానికి గురువుల జీవిత చరిత్రలు ఆదర్శం

- సుభాష్ పత్రీజీ జయంతి వేడుకల్లో న్యూ విజన్ స్కూల్ కరస్పాండెంట్ గుమ్మల తిరుపతి



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (11) : గురువులు, మహనీయుల జీవిత చరిత్రలు నేటి సమాజానికి ఆదర్శమని,వారి జీవితాల్లోని విలువలు,సేవాభావం, క్రమశిక్షణ, ఆలోచనా విధానాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని న్యూ విజన్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ గుమ్మల తిరుపతి అన్నారు.మహనీయుల ఆశయాలను భావితరాలకుఅందించడం ద్వారా విద్యార్థుల్లో మంచి ఆలోచనలు, మానవీయ విలువలు పెంపొందుతాయన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో బుధవారం న్యూ విజన్ కాన్వెంట్ స్కూల్ ఆధ్వర్యంలో బ్రహ్మర్షి పత్రీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిరుపతి మాట్లాడుతూ సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలంటే ప్రతి ఒక్కరిలో మంచి ఆలోచనా విధానం, ఆత్మవిశ్వాసం,మానసిక ప్రశాంతత అవసరమన్నారు. విద్యార్థి దశ నుంచే ధ్యానం అలవాటు చేసుకోవడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని వివరించారు. చదువుతో పాటు నైతిక విలువలు, మానవత్వం, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గురువులు, మహనీయులు చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.పత్రీజీ బోధించిన ధ్యానం,శాంతి, ప్రేమ,మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు సూచించారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు మానసిక ప్రశాంతతను అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమని ,ధ్యానం ద్వారా మంచి ఆలోచనా శక్తిని పెంపొందించు కోవచ్చని,చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేందుకు ఇలాంటి మహనీయుల జయంతి వేడుకలు దోహదపడతాయని తెలిపారు.

నృత్యాలు, ధ్యానం, కేక్ కటింగ్‌తో సందడి...

వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు ఉత్సాహంగా నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు.అనంతరం విద్యార్థులు సామూహికంగా ధ్యాన కార్యక్రమంలో పాల్గొని ధ్యానం ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. పత్రీజీ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి విద్యార్థులు,ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వక్తలు పత్రీజీ జీవిత విశేషాలను, ఆయన ధ్యాన ప్రచారానికి చేసిన కృషిని గుర్తుచేస్తూ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు.బాల్యంలోనే మంచి అలవాట్లు,సానుకూల ఆలోచనలు,ధ్యాన సాధన అలవరచు కోవాలని,తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.పత్రీజీ ఆశయాలు,ధ్యాన సందేశాలు భావి తరాలకు స్ఫూర్తినిస్తాయని, ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వ హించడం ద్వారా విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక బాధ్యత పెంపొందుతుందన్నారు.ఈ కార్యక్రమం లో పిరమిడ్ మాస్టర్లు కోబ్బజి లక్ష్మీ నర్సయ్య, కోబ్బజి వరలక్ష్మి, గాందరి శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మౌలానా ఆజాద్ ఆశయాల సాధనే మనందరి లక్ష్యం కావాలి

-విద్య, సామాజిక న్యాయం, మత సామరస్యం, జాతీయ సమైక్యతకు ఆయన జీవితం ఆదర్శం

-విద్య ద్వారానే సమాజంలో సమానత్వం,అభివృద్ధి సాధ్యం

-జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం చైర్మన్ ఎం.ఏ. నయీమ్



చురకలు విలేకరి కోరుట్ల,నవంబర్ (11) : భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించుకున్న మహనీయుడు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఆయన ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం చైర్మన్ ఎం.ఏ. నయీమ్ పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం జాతీయ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ చైర్మన్ ఎం.ఏ. నయీమ్ ఆధ్వర్యంలో పట్టణంలోని నౌనిహాల్ ఉర్దూ మీడియం హైస్కూల్ తో సహా పలు ప్రభుత్వ ప్రైమరీ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విజేతలకు మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా నయీమ్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం, ఆయన అనుసరించిన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. విద్యను సమాజ అభ్యున్నతికి ప్రధాన సాధనంగా భావించిన ఆజాద్, స్వాతంత్ర్యం అనంతరం దేశ విద్యారంగానికి పటిష్టమైన పునాదులు వేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. విద్య ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలని, పేదరికం, సామాజిక, ఆర్థిక అసమానతలను అధిగమించడానికి విద్యే ప్రధాన ఆయుధమని ఆయన విశ్వసించారని తెలిపారు. దేశంలో ఉన్నత విద్య, సాంకేతిక విద్య, పరిశోధన, సాంస్కృతిక అభివృద్ధికి అవసరమైన సంస్థల నిర్మాణంలో ఆజాద్ చూపిన దూరదృష్టి భారతదేశ ప్రగతికి ఎంతో దోహదపడిందన్నారు. ఆయన కృషి, సేవలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మతం, కులం, ప్రాంతం, భాష అనే భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలన్న మౌలానా ఆజాద్ ఆలోచనా విధానం నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా పేద, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా మార్గనిర్దేశం చేయడం, విద్యా అవకాశాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలకు కాంగ్రెస్ మైనారిటీ విభాగం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. భారతదేశం భిన్న మతాలు, భాషలు, సంస్కృతుల సమ్మేళనమని, పరస్పర గౌరవం, సహనం, సోదరభావంతో ప్రజలంతా కలిసి జీవించాలన్నదే మౌలానా ఆజాద్ ఆశయమని వివరించారు. మత సామరస్యం, భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ సమైక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించాలన్నారు. యువతలో ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించాలని సూచించారు. మౌలానా ఆజాద్ చూపిన మార్గంలో యువత ముందుకు సాగినప్పుడే సమానత్వం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతాయని నయీమ్ పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు విద్యా ప్రోత్సాహం, సామాజిక సేవ, మత సామరస్యం వంటి కార్యక్రమాల ద్వారా ఆచరణలో చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్మన్ వసంత గంగాధర్, 21వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ షహనాజ్ రిజ్వానా, 2 వ వార్డు కౌన్సిలర్ హుమెరా వాసిద్, 17 వ వార్డు కౌన్సిలర్ సోగ్రా బీ, 18 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ రహీం, 4వ వార్డు కౌన్సిలర్ తెడ్డు శిరీష విజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముజీబుర్ రహమాన్, మైనారిటీ నాయకులు రిహన్, ఫెరోజ్ యువకులు సాజిద్, సూఫియాన్, అజాన్ రజా, ముస్తాఖీమ్, అశ్రార్, ఆకిఫ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మౌలాన అబుల్ కలాం ఆశయ సాధనకు కృషి

-మైనార్టీ విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్, ప్యాడ్లు పంపిణీ చేసిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 11 : జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిమ్ ఫహాద్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి భారతదేశ మొదటి విద్యా శాఖ మాత్యులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హాజరయ్యారు.ఈసందర్భంగా వుట్కూరు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉండిపోయిన వ్యక్తి ఆజాద్, విద్యారంగంలో అనేక సంస్కరణలకు ఆధ్యుడు ఆజాద్ , ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను నెలకొల్పి భారతదేశ కీర్తి పతాకాన్ని రేపరెప లాడించారన్నారు.యావత్భారతదేశానికి వారు గొప్ప ఆదర్శమూర్తి అని,రాజకీయ రంగంలో సైతం తనదైన శైలిలో వ్యవహరించిన మహనీయుడన్నారు. భారత దేశ ప్రథమ విద్యాశాఖ మంత్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి (నవంబర్ 11) సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, భారతదేశంలో విద్యా వ్యవస్థకు పటిష్టమైన పునాదులు వేసిన దార్శనిక విద్యావేత్తగా ఆయనను అభివర్ణించారు. 1947 నుండి 1958 వరకు సుమారు 11 సంవత్సరాల పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన ఆజాద్, భారతదేశ విద్యా రంగంలో అనేక చారిత్రాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.దేశంలో ఉన్నత విద్య, , సాంకేతిక విద్య అభివృద్ధికి విశేష కృషి చేసి, ఐఐటీ ఖరగ్‌పూర్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్, ఏఐసిటిఈ, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్,సాంస్కృతిక సంస్థలైన ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్, కేంద్ర సాహిత్య అకాడమీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల స్థాపనకు పునాదులు వేశారని పేర్కొన్నారు.వారి సేవలను స్మరించుకుంటూ భారతదేశ ప్రభుత్వం వారి యొక్క జయంతిని జాతీయ విద్యా దినోత్సవం మరియు జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకుంటున్నారని వారు చెప్పారు.భారతదేశ ప్రభుత్వం వారి సేవలను గుర్తిస్తూ వారి మరణానంతరం 1992లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన "భారతరత్న"తో సత్కరించి గౌరవించింది.వారి జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని షాహబ్ స్కూల్లో గల ప్రభుత్వ బాలికల హై స్కూల్‌లో జయంతోత్సవాలను చాలా గొప్పగా నిర్వహించారు.పలు ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించి విజేతలకు పాట్స్ మరియు పెన్నులను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎస్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రావణ్ నాయక్ , ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్ ఖాన్, ఇన్చార్జి హెచ్ఎం ఆసియా, ఇమ్రాన్ ఘని - అర్బన్ డిసిసి జనరల్ సెక్రెటరీ, సత్తినేని శ్రీనివాస్, అర్బన్ డిసిసి జనరల్ సెక్రెటరీ, కె అశోక్, అర్బన్ డిసిసి జనరల్ సెక్రెటరీ, శ్రీకాంత్, -31 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పొన్నాల రాజేష్, 28 డివిజన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తాళ్లపల్లి శ్రీకాంత్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మరియు అనుబంధ సంస్థల నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఈ సందర్భంగా చాలా చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల సేవకై అనునిత్యం పాటుపడుతున్న టువంటి "ఆల్ఫోర్స్" నరేందర్ రెడ్డిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది అదే విధంగా విద్యార్థులు హోర్షధ్వనుల మధ్య వారికి అభినందనలు తెలిపారు.

సర్పంచ్‌ను దూషించిన వారిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు

-మాల సంఘం రాష్ట్ర నాయకులు కొండ రవీందర్



చురకలు ప్రతినిధి మంథని, నవంబర్ 11 : పుట్టపాక సర్పంచ్ కన్నూరి రాజబాబును అసభ్య పదజాలంతో దూషించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, తిరుపతి రెడ్డిని ఎందుకు అరెస్టు చేయడం లేదో పోలీసులు సమాధానం చెప్పాలని మాల సంఘం రాష్ట్ర నాయకులు కొండ రవీందర్ తెలిపారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు పోరెడ్డి తిరుపతి రెడ్డి, సర్పంచ్ రాజబాబును అవమానకరంగా మాట్లాడారని ఆయన ఆరోపించారు. ఇది హేయమైన చర్య అని అన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ రాజబాబును అవమానించిన తిరుపతి రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా, అరెస్ట్ చేసి చట్ట ప్రకారం ఎస్సి, ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. తిరుపతి రెడ్డి అరెస్ట్ కాకపోవడం వెనుక ఏదైనా కుట్ర ఉందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు ఇప్పటికైనా జాప్యం చేయకుండా తిరుపతి రెడ్డిని అరెస్ట్ చేసి ప్రజలకు నమ్మకం కలిగించాలని కోరారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ఉన్న సొంత పార్టీ నాయకులనే సస్పెండ్ చేయించిన తీరుగానే ఈ ఘటనలోనూ వ్యవహరిస్తున్నారని కొండ రవీందర్ విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో మాల సంగం రాష్ట్ర నాయకులు కారెంగుల సుధాకర్, ఎరుకల రవి, పెద్దపల్లి జిల్లా నాయకులు కారెంగుల సురేష్, బడికెల సతీష్, జంజర్ల మురళి, బండారి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడ్డేల్గుల సమ్మయ్య ఎక్కడున్నాడు?

-ఏడాదిగా దొరకని సమ్మయ్య ఆచూకీ -ఆచూకీ తెలిస్తే చెప్పాలంటూ వేడుకోలు -20,000 నగదు బహుమతి ప్రకటన

చురకలు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 11 : హుజూరాబాద్ పట్టణంలోని తెనుగువాడకు చెందిన గుడ్డేలుగుల సమ్మయ్య (తండ్రి: చిన్న కొమురయ్య) కనిపించకుండా పోయి దాదాపు ఏడాది కావస్తున్నా ఇంకా ఆచూకీ లభించకపోవడంతో ఆయన కుటుంబం తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది.గత ఏడాది (23.03.2025)న సమ్మయ్య అకస్మాత్తుగా కనపడకుండా పోవడంతో కుటుంబసభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు (F.I.R No: 106/2025).ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, కుటుంబ సభ్యులు ఎంతగానో వెతికినప్పటికీ సమ్మయ్య ఆచూకీ లభించలేదు. ఇంటి పెద్దదిక్కు లేకపోవడంతో ఆయన భార్య నర్సమ్మ, కుమారుడు రాకేష్,కుమార్తె సాయిశృతిలు తీవ్ర మనోవేదన అనుభవిస్తున్నారు.తండ్రి కోసం కుమారుడు రాకేష్ ఇప్పటికే పలు జిల్లాలు తిరిగినా ఫలితం లేకుండా పోయిందని కన్నీటిపర్యంతమయ్యారు.

మానవతా దృక్పథంతో సహాయం చేయండి:

హుజురాబాద్ పట్టణానికి చెందిన గుడ్డేలుగుల సమ్మయ్య ఆచూకీ తెలిసిన వారు వెంటనే స్పందించి సమాచారం అందించాల్సిందిగా కుటుంబ సభ్యులు చేతులు జోడించి వేడుకుంటున్నారు. సమ్మయ్యను సురక్షితంగా తమకు కానీ, పోలీసులకు కానీ అప్పగించిన వారికి 20,000 (ఇరవై వేల రూపాయలు) నగదు బహుమతిగా అందజేస్తామని



తెలిపారు.సమాచారం తెలిస్తే హుజూరాబాద్ ఎస్.ఐ (రవి): 99490 51595, కుటుంబ సభ్యుల మొబైల్ నెంబర్ 72888 12890 లకు సమాచారం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

అంగరంగ వైభవంగా "తక్కల్లపల్లి" కుమారుని నిశ్చితార్థ వేడుక

-హాజరైన ఎమ్మెల్యే కౌశిక్, మాజీ ఎంపీ బోయినపల్లి



చురకలు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 11 : జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు కుమారుని నిశ్చితార్థ వేడుక బుధవారం హనుమకొండలోని ఓ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. దీనికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులను ఆశీర్వదించి,వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.తక్కల్లపల్లి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు ఈ వేడుకలకు హాజరై తక్కల్లపల్లి రాజేశ్వరరావుకు,కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

రెడ్డిపల్లి శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

-నలుగురు అరెస్ట్.. ఎనిమిది మంది పరార్ -రూ. 39,940 నగదు, రెండు కార్లు, ఐదు బైకులు స్వాధీనం

చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 11 : వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ శివారులోని వాగు ఒడ్డున మర్రి చెట్టు కింద గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై మంగళవారం పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు.నమ్మదగిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు,జూదం ఆడుతున్న వారిని చుట్టుముట్టి నలుగురిని అదుపులోకి తీసుకోగా,మరో ఎనిమిది మంది పరారైనట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.పరారైన వ్యక్తుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఎస్ఐ తెలిపారు.వీరందరూ వీణవంక, హుజురాబాద్, ఓదెల మండలాల చెందిన వారిగా గుర్తించారు .దాడిజరిగిన ప్రదేశం నుంచి పోలీసులు రూ.39,940నగదు 5 సెల్‌ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలు, 2 కార్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా పేకాట, ఇతర జూద కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.



విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కార్యక్రమం

చురకలు ప్రతినిధి హుజూరాబాద్, నవంబర్ 11 : పిరమిడ్ ఆధ్యాత్మిక సంఘాల ఉద్యమ వ్యవస్థాపకుడు సుభాష్ పత్రీజీ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం హుజూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ధ్యానం వల్ల కలిగే మానసిక ప్రశాంతత, ఏకాగ్రత,జ్ఞాపకశక్తి ప్రయోజనాలను వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.చదువులో రాణించేందుకు ధ్యానం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, యోగా గురువు అనిల్ కుమార్, నాగార్జున డెయిరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు, కౌన్సిలర్ వర్దినేని, రవీందర్ రావు, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, చెల్పూర్ గ్రామ సర్పంచ్ కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ నుంచి అరుణాచలానికి ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్ర



చురకలు ప్రతినిధి
హుజూరాబాద్ నవంబర్ 11 : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని హుజురాబాద్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఈ నెల 22న ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్రనిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ టి. దయాకర్ తెలిపారు.ఈ యాత్రలో భాగంగా భక్తులకు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం, వెల్లూరు గోల్డెన్ టెంపుల్, తిరువణ్ణామలైలోని శ్రీ అరుణాచలేశ్వర స్వామి ఆలయం, అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయాలను దర్శించుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు హుజూరాబాద్ ఆర్టీసీ డిపో నుంచి యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. పెద్దలకు రూ.4,500, పిల్లలకు రూ.3,200 టికెట్ ధరగా నిర్ణయించినట్లు వెల్లడించారు.ఆసక్తి గల భక్తులు ఈ ఆధ్యాత్మిక యాత్రలో పాల్గొనేందుకు ముందస్తుగా టికెట్లు, సీట్లు బుక్ చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ విరాళం

-విద్యార్థుల ఆరోగ్యంపై దాతృత్వం చూపిన ఎన్నారై భరత్ రెడ్డి



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 : వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలోని ఒడ్డెర కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అమెరికాలో స్థిరపడిన వి. భరత్ రెడ్డి వాటర్ ప్యూరిఫైయర్ యంత్రాన్ని విరాళంగా అందజేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ యంత్రాన్ని గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందించిన భరత్ రెడ్డి సేవాభావం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతూ ముందుకు వచ్చిన దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించి,దాతను ప్రోత్సహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌజన్యకు ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని సర్పంచ్ కోరారు.దాతలు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైతే విద్యాసంస్థల అభివృద్ధితో పాటు గ్రామ సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తూ కంచర్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కాలికి గాయం

-వేములవాడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స



చురకలు ప్రతినిధి,
ఎల్లారెడ్డిపేట నవంబర్ 11 : ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కాలికి గాయమైంది.రాజన్న సిరిసిల్ల జిల్లా కథలాపూర్ మండలం ఇప్పపల్లి వద్ద ఓ కార్యక్రమానికి హాజరైన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.కార్యక్రమం సందర్భంగా ప్లెక్సీకి సంబంధించిన బ్యాండ్ ఆయన కాలికి తగిలి అంటుకోవడంతో గాయమైనట్లు సమాచారం. దీంతో తీవ్ర నొప్పితో బాధపడుతున్న ఆది శ్రీనివాస్‌ను వెంటనే వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు కాలికి అంటుకున్న ప్లెక్సీ బ్యాండ్‌ను తొలగించి చికిత్స అందిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనను పరామర్శించేందుకు ఆసుపత్రికి చేరుకుంటున్నారు.

హుజురాబాద్ క్లబ్ ఎన్నికల బరిలో పాత్రికేయులు

-బరిలో సీనియర్ పాత్రికేయులు "ధర్మ నరసింహ"
-పాత్రికేయులకు పెరుగుతున్న మద్దతు



చురకలు ప్రతినిధి హుజురాబాద్
నవంబర్ 11 : హుజురాబాద్ క్లబ్ కార్యవర్గ ఎన్నికలు నవంబర్ 15 ఆదివారం రోజున జరగనున్నాయి. అయితే క్లబ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లుగా సీనియర్ పాత్రికేయులు గడ్డం ధర్మారెడ్డి, కేశిరెడ్డి నరసింహారెడ్డి ఇద్దరూ పోటీ చేస్తున్నారు. తాజా మరో పాత్రికేయుడు, కళాకారుడు, విశ్రాంత ఉద్యోగి విష్ణుదాసు గోపాలరావు కూడా బరిలో నిలిచారు. ఇందులో గడ్డం ధర్మారెడ్డి ఆంధ్రజ్యోతి ఆర్సి ఇన్చార్జిగా ఉన్నారు. ఆయనకు అందరితోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మరో పాత్రికేయుడు కేసిరెడ్డి నరసింహారెడ్డి.. మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్ లకు అత్యంత సన్నిహితుడిగా ఉన్నారు. గతంలో నరసింహారెడ్డి దివంగత మాజీ ఎంపీ సింగాపురం రాజేశ్వరరావుకు కూడా సన్నిహితంగా పనిచేశారు. నరసింహారెడ్డి సతీమణి కేసిరెడ్డి లావణ్య ప్రస్తుతం నాలుగో పర్యాయం మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికై సేవలందిస్తున్నారు. రాజకీయాలకు, గ్రూపులకు అతీతంగా.. నరసింహారెడ్డి ధర్మారెడ్డి లకు అధిక సంఖ్యలో సభ్యులు మద్దతు ఇస్తున్నారు. ఇలాంటి సభ్యులు క్లబ్ కార్యవర్గంలో లో ఉంటే సమన్వయం బాగుంటుందని, క్లబ్ కార్యక్రమాలకు ప్రచారం లభించడంతోపాటు, బలమైన శక్తిగా క్లబ్ రూపు దిద్దుకునే అవకాశం ఉన్నట్టు భావిస్తున్నారు. స్థానిక పాత్రికేయులు కూడా పలువురు వీరికి మద్దతునిస్తూ సభ్యుల మద్దతు సమీకరిస్తున్నారు.

కెప్టెన్‌ను కలిసిన ధర్మ, నరసింహ

హుజురాబాద్ క్లబ్ గౌరవాధ్యక్షులు మాజీఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావును ఈసీ సభ్యులుగా పోటీచేస్తున్న సీనియర్ పాత్రికేయులు గడ్డం ధర్మారెడ్డి, కేసిరెడ్డి నరసింహారెడ్డి కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.తాము మొదటి నుండి క్లబ్ యాక్టివిటీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్ ను కూడా కలిశారు.ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ..సభ్యులు తమకు సహకరించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.క్లబ్‌లో సభ్యుల సంఖ్యను పెంచడంతోపాటు, అధికారికంగా తమ వల్ల అయ్యే పనులకు తప్పకుండా మద్దతు ఇస్తామని తెలిపారు. ఎప్పుడు సభ్యులకు అందుబాటులో ఉంటూ క్లబ్ లో వివిధ కార్యక్రమాల నిర్వహణకు సహకరిస్తామని తెలిపారు. తమకు సంఘాలలో పనిచేసిన అనుభవం కూడా ఉందని, ఇటు అధికార వర్గాలతో, అటు క్లబ్ నాయకత్వంతోను సంబంధాలు ఉన్నాయని వివరించారు.

నకిలీ లోన్ యాప్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-తక్కువ వడ్డీతో తక్షణ రుణాల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముఠాలు
-ఎస్పీ మహేష్ బి. గీతే



చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట,
నవంబర్ 11 : నకిలీ లోన్ యాప్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికావద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే సూచించారు. తక్కువ వడ్డీతో తక్షణ రుణాలు అందిస్తామంటూ గుర్తుతెలియని యాప్స్ ద్వారా వచ్చే ప్రకటనలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.లోన్ మంజూరు చేస్తామంటూ ముందస్తుగా ఫీజులు చెల్లించాలని కోరే యాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, వ్యక్తిగత సమాచారం, ఇతర రహస్య వివరాలను గుర్తుతెలియని వ్యక్తులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు.రుణాలు పొందాలనుకునే వారు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గుర్తింపు, నియంత్రణ పరిధిలోని బ్యాంకులు, ఆర్థిక సంస్థల ద్వారానే రుణాలు పొందాలని ఎస్పీ సూచించారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్పీ మహేష్ బి. గీతే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండి తమ ఆర్థిక భద్రతను కాపాడుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన
పెద్దబొంకూరు మాజీ ఉపసర్పంచ్ ,వార్డు సభ్యులు

-రైతన్నలు అందరూ సహకరించాలి
-ఎల్మినో అనేది ప్రకృతి విపత్తు
-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు



చురకలు (పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి)
కమాన్ పూర్ నవంబర్ 11 : పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ కల్వల సంపత్, వార్డు సభ్యులు కల్వల శ్రీలత రామరాజు, వార్డు సభ్యులు రాజేశం గౌడ్, వార్డు సభ్యులు మిట్టపల్లి మహేశ్వరి రాజేశం, కల్వల లచ్చయ్య, కల్వల సదానందం, తగరం జయరాజు, కల్వల రాజేశం, తగరం కోటేశ్, తగరం కమల్, తగరం వంశీ, కల్వల సంపత్, కల్వల విఘ్నేష్, కల్వల లచ్చయ్య, కల్వల శ్రీనివాస్ గార్లు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సాధరంగా ఆహ్వానించారు.అనంతరం పెద్దపల్లి మండలంలోని బొంపల్లి, మెరపల్లి, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి, కాపులపల్లి మరియు కనగర్తి గ్రామాల్లో సింగిల్ విండో మరియు ఐకెపి వారి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు మరియు ప్రజా ప్రభుత్వ పాలనకు మెచ్చి పలువురు ఇతర పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని అన్నారు. ఎల్మినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గి ఎండ తీవ్రత పెరిగి సాగునీరు కొరత ఏర్పడుతుందని దానికి అనుగుణంగా రైతన్నలు ఎప్పుడూ పండించే వరి సాగు కాకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. ఎల్మినో అనేది ప్రకృతి విపత్తు అని దాన్ని ప్రతిపక్షాలు ఆసరాగా తీసుకొని రాజకీయం చేస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. ప్రజలు మరియు రైతన్నలు అందరూ ఎల్మినో విపత్తు విషయంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పెద్దబొంకూరు నాయకులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా యమద్వితీయ వేడుకలు

రామ కిష్టయ్య సంగన భట్ల...

ప్రాచీన సాంప్రదాయాలకు నెలవైన ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలో యమ ద్వితీయ పర్వదిన వేడుకలను బుధ వారం ఘనంగా నిర్వహించారు. యమ ద్వితీయ సందర్భంగా మహా అభిషేక ఆయుష్యసూక్తం, యమ సూక్తమంత్రం,. పురుష సూక్తం ప్రత్యేక పూజాదికాలను, అనంతరం జ్వరహర స్తోత్రము, ఆయుష్య హోమం, రోగ నివారణ సూర్యములచే పంచామృత అభిషేక యమాష్టక పఠనం, హారతి, మంత్రపుష్ప,తీర్థ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అల్వాల శ్రీనివాస్,దేవస్థానం ధర్మకర్తల మండలి మాజి అధ్యక్షులు జక్కు రవీందర్, వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ,ఓంకార శర్మ,సీనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి,అర్చకులు నేరెళ్ల సంతోష్ కుమార్,నేరెళ్ల విజయ్ కుమార్,బొజ్జ సంతోష్ కుమార్,బొజ్జ సంపత్ కుమార్ ,బొజ్జ రాజగోపాల్,మరియు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.ఆకాల మృత్యు రాహిత్యానికి, దీర్ఘ ఆయువుకై ప్రత్యేకంగా గోత్రనామాదులతో ఆయుష్యసూక్త యుక్త పూజలను నిర్వహించగా,పవిత్ర గోదావరి నదిలో ఉదయాత్పూర్వం నుండి మంగళ స్నానాలు ఆచరించిన భక్తులు విశేష పూజాధి కాలలో పాల్గొని తరించారు. అపమృత్యు,పీడా నివారణకై యమ గండా దీపానికి దీనికి నూనె



పోసుకున్నారు.

సంప్రదాయాచరణ

కార్తీక శుక్ల విదియను “కాంతి ద్వితీయ,పుష్ప ద్వితీయ,యమ ద్వితీయ,అని పిలుస్తారు.క్షేత్రంలోని స్థానికులు వంశ పారంపర్య సాంప్రదాయాచరణలో భాగంగా ఏడాదికో మారు అరుచెందే భగినీ హస్త భోజనానికి విశేష ప్రాధాన్యతచ్చే క్రమంలో ఈ సందర్భంగా సోదరులు, తోబుట్టువుల ఇళ్ళకు ఆహ్వానింపబడి, కానుకలను స్వీకరించి పండగ జరుపుకున్నారు.

కార్తీక దామోదరునికి పూజలు

కార్తీక మాసోత్సవ వేడుకల సందర్భంగా కార్తీక శుక్లపక్ష ద్వితీయ నాడు క్షేత్రం భక్తజన సంద్రమైంది. ఉదయాత్పూర్వం పవిత్ర జలాలను తెచ్చి,స్థానిక ఇల వేల్పులను అభిషేకించారు.ప్రధానాలయాలైన శ్రీయోగానంద,ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ,శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజ,ప్రసన్నాంజనేయ, శ్రీరామలింగేశ్వ రాలయాలలో ఉదయం ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు కంకుమార్చనలు, నిత్య కళ్యాణా కార్యక్రమాలను నిర్వహించగా, సాంప్రదాయాచరణాసక్తులైన భక్తులు ప్రత్యేక పూజాదికాలలో పాల్గొన్నారు. శ్రీవేణుగోపాల,శ్రీవేంకటేశ్వర అలయాల మధ్యగల ఉసిరిక వృక్షం వద్ద కార్తీక దామోదరునికి ఈసందర్భంగా ప్రత్యేక పూజలోన రించారు. భక్తిపారవశ్యులైన ముత్తయిదువలు ఉసిరిక చెట్టుచుట్టూ సనాత ఆచార ప్రకారం ప్రదక్షిణలు గావించారు. విష్ణు అర్పణగా వత్తుల దీపాలను వెలిగించారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో దొప్పలలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు. శ్రీరామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక చండీ ప్రదక్షిణలను ఆదరించారు.

ఉప్పొంగిన భక్తిపారవశ్యం

హరిహర స్వరూపమూ, హరిహరాదులకు ప్రియమైన కార్తీక మాస సందర్భంగా,ప్రత్యేకించి శివకేశవుల సన్నిధి,భక్తుల పాలిటి పెన్నిధిగా పేరెన్నికగన్న హరి హర క్షేత్రమైన ధర్మపురి పట్టణంలో బుధ వారం భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. క్షేత్రంలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్సవాలలో అంతర్భాగంగా, యమ ద్వితీయగా వినుతి కెక్కిన కార్తీక శుద్ధ ద్వితీయ పర్వదినమైనందున రాష్ట్రం నలుమూలల నుండే గాక, రాష్ట్రేతర సుదూర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తులు గోదావరి స్నానాదులు ఆచరించారు.ఉదయాత్పూర్వం నుండే పిల్లా పాపలను చంకల్లో ఎత్తుకుని, భక్తిపరవశులై పరి సరాలను మైమరచి, తరతరాల వారసత్వ ఆచార నేపథ్యంలో క్షేత్రానికి అరుదెంచి,పవిత్ర గోదావరినది లో మంగళ స్నానాలను ఆచరించి, ప్రత్యేక పూజాదులలో పాల్గొని, అనంతరం దైవ దర్శనాలకై బారులు తీరి వివిధ ఆలయాల ముందు వేచి యున్నారు. దేవస్థానంలో ప్రత్యేక పూజాదులలో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు.వివిధ ఆలయాల అర్చకుల ఆధ్వర్యంలో,దేవస్థానం సిబ్బంది పర్యవేక్షణలో ప్రత్యేక అర్చనలు గావించగా, భక్తులు తన్మయత్వంతో భాగస్వాములై, కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో తనివితీరా వీక్షించి తరించారు. అనూహ్య రీతిలో క్షేత్రానికి ఏతెంచిన భక్తులకు దేవస్థానం పక్షాన ఏర్పాట్లు చేశారు.



ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం



-రాష్ట్ర సంక్షేమ శాఖ అడ్లూరి మంత్రి లక్ష్మణ్ కుమార్

చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 11 : గ్రామాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీలోకి సర్పంచులు రావడం సంతోషకరమని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేటలో జరిగిన కార్యక్రమంలో దమ్మన్నపేట సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి, ఆత్మకూరు సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరగా మంత్రి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించు కోలేదని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తోందన్నారు.అర్హులకు రేషన్ కార్డులు, సన్న బియ్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం కల్పించామని తెలిపారు. రెండు గ్రామాల అభివృద్ధికి 100 శాతం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంతకు ముందు రంగధాంపల్లి గ్రామంలో నర్మెట్ల మౌనిక మహేష్ లకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి ప్రారంభించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎద్దు శంకరయ్యను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, సర్పంచ్ అనిల్ పాల్గొన్నారు.

సృజనాత్మకత వెలికితీయడానికే

యువజనోత్సవ వేడుకలు



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 : యువజనోత్సవాల ద్వారా యువతలోని సృజనాత్మకత, కళలు,క్రీడలు, నాయకత్వ లక్షణాలను వెలికితీయడానికి నిర్వహించే సాంస్కృతిక వేడుక అని జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ పేర్కొన్నారు.జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా స్థాయి యువనోత్సవ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కళా విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో మొత్తం 167 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. జానపద నృత్యంలో 9 బృందాలు, జానపద గేయాల్లో 5 బృందాలు, పెయింటింగ్‌లో 12 మంది, కవితా రచనలో 15 మంది పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ సత్య ప్రణవ్ యువతలో సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీయడమే యువజనోత్సవాల ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఎస్‌కేఎన్‌ఆర్ బాయ్స్ కళాశాల ప్రిన్సిపల్, గర్ల్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షుడు పరశు రామ్ గౌడ్, యువజన సంఘాల నాయకులు రాజేశ్, విక్రమ్ రెడ్డి, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత కొండ రవి పాల్గొన్నారు. కాగా ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా,సతీశ్, పరశురామ్ గౌడ్, శ్యాంసుందర్ వ్యవహరించారు.

సింగరేణి క్వాటర్లలో కోతుల బెడద నివారించండి



చురకలు పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 11 : రామగిరి మండలం సెంటినరీ కాలనీ పరిధిలోని పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల సింగరేణి క్వార్టర్లలో కోతుల మరియు కుక్కల బెడద నివారించాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆర్జీ3 జీఎంకు వినతిపత్రం అందజేశారు.ఆర్ జి త్రీ జనరల్ మేనేజర్ మధుసూదన్ కి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మెమోరాండం ఇస్తూ రాబోయే వేసవిలో నీటి ఎద్దడి నివారణ చర్యలు అదేవిధంగా కాలనీలో కుక్కలు కోతుల బెడద నివారణకై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది దీనికిగాను జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి నివారణ చర్యలు చేపడతామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ దేవ శ్రీనివాస్ సెంట్రల్ కమిటీ మెంబర్ కేశవరావు పెద్ది స్వామి డివిజన్ నాయకులు ఎండి షరీఫ్ ఓసిపి వన్ ఫిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,నవంబర్ 11 : మెట్‌పల్లి మండలానికి ఇటీవలే నూతనంగా తహసీల్దార్‌గా బాధ్యతలు చెప్పటి బుధవారం ఆత్మకూరు గ్రామానికి విచ్చేసిన తహసీల్దార్ ముక్తార్ పాషాను అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పసుల సుమన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కసాడి తిరుపతి,జీపీఓ రాజేశం,నేరెళ్ల ప్రభాకర్, తుమ్మల రాజారెడ్డి,జీవన్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,సాయి రెడ్డి,మున్నా,పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం



చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 11 : పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మల్లాపూర్ మండలంలోని వాల్గొండ తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వాల్గొండ సర్పంచ్ వసంత, కిసాన్ సెల్ అధ్యక్షుడు జలపతి రెడ్డి, మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య, నాయకులు జమాల్, రాజేందర్, కిషన్, కిరణ్, రవి, గంగాధర్, ప్రభాకర్, ఆశయ్య, యువజన నాయకులు బద్ధి విక్కీ, గౌతమ్, నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తును తరిమేద్దాం - బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం

-చర్లబూత్కూర్ గ్రామంలో విస్తృత తనిఖీలు




చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , నవంబర్ 11 : కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించిన కరీంనగర్ రూరల్ పోలీసులు బుధవారం కరీంనగర్ రూరల్ మండలంలోని చర్లబూత్కూర్ గ్రామంలో కరీంనగర్ రూరల్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 100మోటార్ సైకిళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి,వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు.అనంతరం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులకు మాదక ద్రవ్యాల నిర్మూలన, యువత భవిష్యత్తు, ఆన్‌లైన్ గేమింగ్ వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ యువత గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిసలై తమ ఆరోగ్యాన్ని, జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కొంతమంది యువత ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్‌కు అలవాటు పడి డబ్బులు కోల్పోతూ, అప్పులపాలై ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి మొబైల్ ఫోన్లను అప్పుడప్పుడు పరిశీలిస్తూ అనుమానాస్పద ఆన్‌లైన్ యాప్స్, గేమింగ్ యాప్స్ వినియోగి స్తున్నారా లేదా గమనించాలని సూచించారు. పిల్లలు కళాశాలలకు క్రమంతప్పకుండా వెళ్తున్నారా,చదువుపై దృష్టిపెడుతున్నారా అనే విషయాలను తెలుసుకునేందుకు తల్లిదండ్రులు నెలకు కనీసం రెండు, మూడు సార్లు కళాశాలలను సందర్శించి అధ్యాపకులతో మాట్లాడాలని కోరారు.అలాగే పిల్లల ప్రవర్తనలో ఆకస్మిక మార్పులు, అనవసరమైన చిరాకు, బద్ధకం, కళ్లలో ఎర్రదనం, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వారి ప్రవర్తనను గమనించాలని సూచించారు. వారు ధూమపానం, మద్యపానం, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారేమో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.యువతను చెడు వ్యసనాల నుంచి కాపాడటం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలోని పెద్దలు,కుల సంఘాల నాయకులు,యువకులు తరచూ సమావేశాలు ఏర్పాటు చేసుకుని యువత ప్రవర్తనను గమనించాలని, ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసల వుతున్నట్లు లేదా అసాంఘిక, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతు న్నట్లు గుర్తిస్తే వారి తల్లిదండ్రులకు తెలియజేసి, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అలాంటి యువతకు పోలీసుల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించి మంచి మార్గంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను వివిధ రకాలుగా మోసం చేస్తున్నారని అధికారులు తెలిపారు. ముఖ్యంగా రైతులకు రైతుబంధు డబ్బులు జమ అయ్యాయా లేదా తెలుసుకోవాలని, మీ ఖాతాలో డబ్బులు పడ్డాయని చెబుతూ ఫోన్ చేసి ఓటీపీలు అడుగుతున్నారని, మరికొందరు లక్కీ డ్రా పేరుతో డబ్బులు వచ్చాయని ఆశ చూపిస్తూ వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు సేకరించి బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను కాజేస్తున్నారని వివరించారు.కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ బ్యాంకు వివరాలు, ఏటీఎం వివరాలు, ఓటీపీ నంబర్లు ఇతరులకు తెలియజేయకూడదని స్పష్టం చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు, అనుమానాస్పద యాప్స్‌ను ఓపెన్ చేయకూడదని, డబ్బులు వచ్చాయని ఆశ చూపే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిరంజన్ రెడ్డి , ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసులు, మహిళా కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగట్టులో.. అన్నదాతకు శఠగోపం



-రైతన్నలను మోసం చేస్తున్న దళారులు

(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్) శంకరపట్నం మండలం కొత్తగట్టుతోపాటు పలు గ్రామాల్లో రైతన్నలను దళారులు మోసం చేస్తున్నారు. హుజురాబాద్ శంకరపట్నం మానకొండూరు తదితర ప్రాంతాల్లో వరి ధాన్యాన్ని క్వింటాలకు రూ. 4000 చొప్పున అక్కడి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు.ఆ వ్యాపారులను శంకర పట్టణంలోని గ్రామాలకు రానివ్వకుండా దళారులు అడ్డుకుంటున్నారు. క్వింటాలకు కేవలం రూ 3400 నుండి 3600 రైతులకు చెల్లిస్తున్నట్టు తెలుస్తోంది.దీంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు.మార్కెటింగ్ శాఖ అధికారులు,తూనికలు కొలతల శాఖఅధికారులు కూడా ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని రైతులు వాపోతున్నారు.అసలే ఎల్ నినో కారణంగా కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ రైతన్నలు కరెంటు మోటార్ల ద్వారా సేద్యం చేసి పంటను పండించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకుండా దళారులు అడ్డుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. అధికార యంత్రంగా స్పందించి దళారుల ఆట కట్టించి రైతులు శ్రమించి పండించిన పంటకు మంచి ధర వచ్చేట్లు చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.


జగిత్యాలలో పోలీసుల విస్తృత తనిఖీలు



-వాహనదారులకు కౌన్సెలింగ్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 : జగిత్యాల పట్టణంలో బుధవారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.పట్టణం లోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ఏకకాలంలోఈ తనిఖీలు కొనసాగాయి. వాహనాల నంబర్ ప్లేట్లు సక్రమంగా ఉన్నాయా లేదా,వాహనాలకు సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు ఉన్నాయా అనే అంశాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులను గుర్తించి కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. నంబర్ ప్లేట్లు లేని, సరైన నంబర్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్ స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.సీఐ కరుణాకర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని,తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని కోరారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్లే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, వాహనాలకు సంబంధించిన పత్రాలన్నీ వెంట ఉంచుకోవాలని సూచించారు. వాహన దారుల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.పట్టణ ఎస్ఐ లు సుప్రియ,కిరణ్ కుమార్, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలి



చురకలు విలేఖరి,జగిత్యాల, నవంబర్, 11 : ఈరోజు హైదరాబాద్ లోని టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని గార్ల ఆధ్వర్యంలో (33) జిల్లాల అధ్యక్ష కార్యదర్శులతో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయుటకు ప్రభుత్వ హామీ మేరకు అధ్యయన కమిటీ వేయుట,పిఆర్సి 2023 రిపోర్టు తెప్పించి వెంటనే అమలు అయ్యేలా చూడాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం మరింత పటిష్టంగా అమలు అయ్యేలా చూడటం,పెండింగ్ డిఏ ల విడుదల, పెండింగ్ బిల్లుల విడుదల,వివిధ శాఖలలో పదోన్నతులు జిల్లాలోని ఉద్యోగుల ఇతర సమస్యల గురించి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు వివరించి, ప్రభుత్వం ద్వారా త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరినారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సంఘం ప్రకటించే కార్యాచరణ అమలు చేయుటకు జగిత్యాల జిల్లా ఉద్యోగుల పక్షాన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారమ య్యేలా టిఎన్జీఓ సంఘం కృషి చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని అన్నారు.ఇట్టి సమావేశంలో కేంద్ర సంఘం సహధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ, కస్తూరి వెంకటేశ్వర్లు,కోశాధికారి శ్రీమతి ఉమాదేవి, కేంద్ర సంఘంకార్యవర్గ సభ్యులు రాగి శ్రీనివాస్, హార్మిందర్ సింగ్,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణంతో గ్రామాల్లో కొత్తదనం



-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 11 : జిల్లాలో మొదటి మ్యాజిక్ డ్రెయిన్ కు శంకుస్థాపన చేయడం ఆనందదాయకమని, దీని నిర్మాణంతో గ్రామాల్లో కొత్తదనానికి నాంది పలుకుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. రూ.25 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి ఆవరణలో మొక్క నాటారు. జిల్లాలోనే మొదటిసారిగా రూ.3.50 లక్షలతో చేపట్టనున్న మ్యాజిక్ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో రూ.5 లక్షల చొప్పున మున్నూరుకాపు, రెడ్డి కుల సంఘ భవనాలకు, రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన దీటి లావణ్య– రాజయ్య, గడ్డం అంజయ్య– ఈశ్వరి దంపతుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొని లబ్ధిదారులకు చీరను కానుకగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, నిత్య పారిశుద్ధ్యంతో ఆరోగ్య వాతావరణం నెలకొంటుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పేదల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తోందని, మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిపల్లి వనిత ఆనందరెడ్డి, డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, ఎంపీడీవో రమాదేవి, ఎంపీఆర్వో షాదబ్ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.